06ATP27_06ATP27.qxd 10-04-2023 PM 10:39 Page 1



# పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి

- శ్రీ సత్యసాయి జిల్లా తేదేపా అధ్యక్షులు బి.కె.పార్థసారథి
- విద్యుత్ చార్జీల పెంపును నిరసనగా టిడిపి శ్రేణులు



సబ్ స్టేషన్ ముందు ఆందోళన చేస్తున్న టిడిపి నేతలు



మాట్లాడుతున్న బికె.పార్థసారథి

పెనుకొండ, ఏప్రిల్ 10 ప్రభాత వార్త : ట్రూ అప్ చార్జీల ముసుగులో పెంచిన విద్యుత్‌చార్జీలను తక్షణం తగ్గించాలని శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని సబ్ స్టేషన్ ఎదురుగా బికె ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 2014కుముందు 1.2 మిలియన్ యూనిట్లు లోటు విద్యుత్ ఉండేదన్నారు. 2019 నాటికి లోటు నుంచి మిగులు విద్యుత్ తెచ్చిన ఘనత చంద్రబాబు నాయుడిదన్నారు. 2019 నుంచి జగన్ ప్రభుత్వం ఇప్పటి వరకు 7సార్లు విద్యుత్‌చార్జీలు పెంచి ప్రజలు మోయలేనిభారం మోపుతోందని ఆరోపించారు. పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా తెచ్చి అప్పు మొత్తం రూ.57,188 కోట్ల భారాన్ని విద్యుత్ వినియోగదారులపై పడిందని ధ్వజమెత్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జెన్‌కో, సీజీఎస్‌లలో ఒక యూనిట్ విద్యుత్ సరాసరి రూ.5లకే లభిస్తోందని ప్రభుత్వ రంగ సంస్థలలో విద్యుత్ ఉత్పత్తి చేయకుండా నిలిపివేసి కమిషన్ల కోసం ఒక యూనిట్ సరాసరి రూ.9పెట్టి బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేశారని ఆయన విమర్శించారు. బహిరంగ కొనుగోళ్లకు రూ.12,200 కోట్లు ఖర్చు చేశారన్నారు. ఈ వేసవిలో ప్రజలకు విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే 24 గంటల్లోపు వాటిని పునరుద్దరణ చేయాలని విద్యుత్ అధికారులను కోరారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగిస్తే వాటిని పగులగొడతామని పార్థసారథి హెచ్చరించారు. ప్రజలకు, రైతులకు సంబంధించిన విద్యుత్ సమస్యలపై తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునిమడుగు వెంకటరాముడు, రాంపురం సర్పంచు శ్రీనివాసులు, రఘువీరా చౌదరి, రవిశంకర్, హుజురుల్లాఖాన్, జావిద్, లక్ష్మినారాయణరెడ్డి, బాబుల్‌రెడ్డి, చంద్రకాంతమ్మ, గాయత్రి, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మండల కన్వీనర్ యాతం పోతులయ్యను అభినందించిన నారా లోకేష్



యాతం పోతులయ్యను అభినందిస్తున్న నారా లోకేష్

కనగానపల్లి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళ: రాప్తాడు నియోజకవర్గంలో సక్సెస్ అయినందుకు కనగాన పల్లి టిడిపి మండల కన్వీనర్ యాతం పోతులయ్యను నారా లోకేష్ అభినందించారు. అలాగే 2023 జరిగే సార్వత్రిక ఎన్నిక ల్లో తెలుగుదేశం పార్టీ గెలువు కోసంఅలాగేరాప్తాడునియోజకవర్గంలో పరిటాలసునీతను మరోసారి ఎమ్మెల్యేను చేసేందుకు మీరంతా బాగా కష్టపడాలని ఆయనకు కితాబిచ్చారు.

# రాకెట్ల గ్రామంలో విరబూసిన బ్రహ్మకమలాలు

-పూజలు చేసిన కుటుంబ సభ్యులు



విరబూసిన బ్రహ్మకమలాలు

ఉరవకొండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో పెన్నవహోబిళం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ ఛైర్మెన్ యం.అశోక్ కుమార్ ఇంట్లో సోమవారం అరుదైన 4 బ్రహ్మకమలాలు విరబూసింది. బ్రహ్మకమలం విరమూసిన వెంటనే కుటుంబ సభ్యులు కమలానికి పూజలు నిర్వహించారు. హిందూ పురాణాల ప్రకారం బ్రహ్మకమలంపై బ్రహ్మదేవుడు కూర్చుని ఉంటాడని ఆ కమలం ఇంట్లో విరబూయడం శుభ సూచకమని చెబుతారు. అరుదుగా ఏడాదికొకసారి విరబూసే బ్రహ్మకమలం ఇదివరకు హిమాలయా పర్వతాల్లో అరుదుగా లభించిన మొక్క కాగా అది కాలక్రమేనా ప్రతి ఇంటి ఆవరణంలోనూ పెంచడం జరుగుతూ వస్తోంది. ఈ యొక్కపై ఆకులే పువ్వుగా రూపాంతరం చెందుతాయని చెబుతారు.

# సక్రమంగా పనిచేస్తున్నా డబ్బులివ్వాలని వేధిస్తారా..?!

-తహశీల్దార్ కార్యాలయంలో ఎఫ్‌పీ షాపు డీలర్ భర్త ఆందోళన

-నష్టానికి పనిచేస్తుంటే నెలకు రూ.5వేల కావాలంటున్నారని ఆగ్రహం



తహశీల్దార్ కార్యాలయంలో సీఎస్‌డిటీ ముందు ఆవేదన వ్యక్తం చేస్తున్న ఎఫ్‌పీ షాపు డీలర్ భర్త వశికేరి మల్లికార్జున

ఉరవకొండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : ఎఫ్‌పీ షాపు డీలర్‌గా ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకొని ప్రజలకు నిత్యవసర వస్తువులను సక్రమంగా సరఫరా చేస్తుంటే ఏవో వంకలు వెతికి రెవిన్యూ అధికారులు డబ్బులివ్వాలని వేధింపులకు గురి చేస్తున్నారని ఉరవకొండ పట్టణంలోని 13వ నంబర్ ఎఫ్‌పీ షాపు డీలర్ వశికేరి నాగేశ్వరి భర్త వశికేరి మల్లికార్జున ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మధ్యాన్నం తహశీల్దార్ పిలిచారని కార్యాలయంకు వచ్చిన ఆయన అక్కడ ఆయన లేకపోవడంతో ఆయనకు ఫోన్‌చేసి మాట్లాడిన అనంతరం సీఎస్‌డీటీ రమేష్‌బాబు ముందు తన గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా వశికేరి మల్లికార్జున మాట్లాడుతూ ఈనెల 1వ తేదీన ఎండీయు ఆపరేటర్లు స్ట్రైక్ చేస్తున్నారంటూ తన ఎఫ్‌పీ షాపుకు వచ్చిన తహశీల్దార్, సీఎస్‌డీటీలు వీఆర్‌ఓ బయోమెట్రిక్ లాగిన్ చేయించి ఎఫ్‌పీ షాపులోనే బియ్యం వేయాలని ఆదేశించడంతో ఒక్కరోజే 161 మంది లబ్దిదారులకు బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. అయితే సోమవారం ఉదయం వీఆర్‌ఓ మొబైల్ నుండి తహశీల్దార్ తనకు ఫోన్‌చేసి యండీయు ఆపరేటర్లకు సరుకులు ఇవ్వకుండా ఎఫ్‌పీ షాపులోనే ఎలా పంపిణీ చేస్తావని ఇక్కడికి రావాలని నీమీద చర్యలు తీసుకుంటామని ఫోన్లో బెదిరించారని ఆయన ఆరోపించారు. ఈ విషయమై తహశీల్దార్‌ను కలిసి మాట్లాడుదామని వస్తే కార్యాలయంలో సీఎస్‌డీటీ తప్ప మరొకరు లేరన్నారు. అష్టకాష్టాలు పడుతున్న తమకు నెలకు 5వేల రూపాయలు డబ్బులు కావాలని డిమాండ్ చేస్తున్నారని ఇవ్వనందుకే ఇలా వేధిస్తున్నారని ఆరోపించారు. తమ ఎఫ్‌పీ షాపులో రికార్డులు ఎప్పుడైనా పరిశీలించుకోవ్చని కార్డుదారులకు సక్రమంగా బియ్యం అందిస్తున్నామని డీలర్ భర్త వశికేరి మల్లికార్జున అన్నారు.

# పోలీస్ స్పందనకు 53 అర్జీలు



స్పందన అర్జీలు స్వీకరిస్తున్న ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్

పుట్టపర్తి, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలపై విచ్చేసిన ప్రజలు 53 అర్జీలను అందించారు. ఈ మేరకు ప్రజల సమస్యలను ఎస్‌పి స్వయంగా సావధానంగా విని పిటిషనర్లతో స్వయంగా మాట్లాడారు. ముఖ్యగా రస్తావివాదాలు, కుటుంబ కలహాలు, భర్త,అత్తారింటి వేధింపులు, ఉద్యోగమోసాలు, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు, సైబర్ క్రైం ఇలా తమకున్న సమస్యలను ఎస్‌పి ముందు ప్రజలు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. పోలీస్ పరిదిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని స్పందన ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఎస్‌పి సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పితో పాటు అడిషనల్ ఎస్‌పి కె.వి.రామకృష్ణప్రసాద్, ఎస్‌బి డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పలువురిని పరామర్శించిన దుద్దుకుంట వెంకటరామిరెడ్డి



ఖలందర్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న దుద్దుకుంట వెంకటరామిరెడ్డి



వాల్మీకి శంకర్‌ను పరామర్శిస్తున్న దుద్దుకుంట వెంకటరామిరెడ్డి దృశ్యం

కొత్తచెరువు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : మండల కేంద్రమైన కొత్తచెరువులోని పలు కుటుంబాల వారిని పుట్టపర్తి నియోజకవర్గ శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీదర్ రెడ్డి తండ్రి దుద్దుకుంట వెంకటరామిరెడ్డి సోమవారం పరామర్శించారు. కొత్తచెరువుకు చెందిన వలి కుమారుడు ఖలందర్ ఆదివారం హిందూపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో యువకుడి మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే వడ్డెరల కాలనీకి చెందిన సీనియర్ నాయకులు వడ్డే పెదన్న మృతి చెందడంతో ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి కాలు ఫ్యాక్చర్ కావడంతో శస్త్రచికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్న వాల్మీకి పాదయాత్ర శంకర్‌ను పరామర్శించి, ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, రెడ్డప్పరెడ్డి, దాల్‌మిల్ సూరి, పేయింటర్ కేశవ తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా పది పరీక్షలు

కొత్తచెరువు, ఏప్రిల్ 10, ప్రభాతవార్త : శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా 125 పరీక్షా కేంద్రాలలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఎలాంటి మాస్ కాపియింగ్‌కు తావు లేకుండా సజావుగా జరుగుతున్నట్లు ఇన్‌చార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి యు.మీనాక్షి తెలియజేశారు. నాలుగవ రోజు గణిత పరీక్ష రెండు డివిజన్ కేంద్రాలలోని పెనుకొండ డివిజన్ నందు 63 కేంద్రాలలో 13158 మంది విద్యార్థులు పరీక్ష రాయాల్సి ఉండగా, 12973 మంది విద్యార్థులు హాజరయ్యారని, మిగిలిన 185 మందిగైర్హాజరైనట్లు తెలియజేశారు. అలాగే ధర్మవరం డివిజన్‌లోని 62 పరీక్షా కేంద్రాలలో 11,458 మంది హాజరు కావాల్సి ఉండగా, 11,345 మంది హాజరయ్యారని, 113 మంది గైర్హాజరైనట్లు తెలియజేశారు. శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా 99% మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలియజేశారు.

# మొక్కే కదా అని నిర్లక్ష్యం చేస్తే భారీ మూల్యం తప్పదు..!

- జాలెమ్మ మఠంలో కొనసాగిన మొక్కలు నాటే కార్యక్రమం
- హాజరైన గవిమఠం ఉత్తరాధికారి శ్రీ కరిబసవరాజేంద్రస్వామి



మొక్కలు నాటుతున్న ఉత్తరాధికారి శ్రీ కరిబసవరాజేంద్ర మహాస్వామి

ఉరవకొండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : మొక్కే కదా అని నిర్లక్ష్యం చేస్తే మనం భారీ మూల్యం చెల్లించు కోక తప్పదని గవిమఠం ఉత్తరాధికారి జగద్గురు శ్రీ కరిబసవరాజేంద్ర మహాస్వామి పేర్కొన్నారు. పట్టణానికి చెందిన నిస్వార్థ సంస్థ వ్యవస్థాపకులు తాటికొండ వెంకట్ పట్టణ శివారు అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కనగల ప్రసిద్ధ జాలెమ్మ మఠం ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టగా ఉత్తరాధికారితో పాటు ఉరవకొండ రూరల్ సీఐ బి.శేఖర్, సర్కిల్‌లోని ఎస్‌ఐలు సత్యనారాయణ, రామచంద్రయ్య తదితరులు ముఖ్య అతిధులుగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతకు చెట్లు ప్రధానమైనవని ప్రతిఒక్కరూ సందర్భం ఏదైనా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. కోవిడ్, వైరస్, బ్యాక్టీరియాల నుండి మనం రక్షణ పొందడానికి చెట్లు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్, గీతా ప్రచారక్ దివాకర్, నిస్వార్థ ప్రతినిధులు చంద్రశేఖర్, శ్రీవాణి, రజనీకుమారి, గంగాధర్, శ్రీనివాసరావు, మహేంద్ర, జాలెమ్మ మఠం ప్రతినిధి గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలి

- సబ్ స్టేషన్ వద్ద టిడిపి నాయకులు ధర్నా



ధర్నా నిరసనలు తెలియజేస్తున్న టిడిపి నాయకులు

రొద్దం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ విద్యుత్ చార్జీలు పెంచి రైతులను, ప్రజలను నడ్డి విరుస్తున్నారని పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు పెనుకొండ ఇంచార్జ్ బి.కె పార్థసారథి ఆధ్వర్యంలో రొద్దం మండలం తురల్కా పట్నం సమీపాన ఉన్న సబ్ స్టేషన్ వద్ద టిడిపి నాయకులు ధర్నా చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నిరసనలు తెలియజేశారు. పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించకపోతే పెద్ద ఎత్తున రాస్తాకోలు, ఆందోళనలు ఉధృతం చేస్తామని సీయం జగన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కె. నాగేంద్ర టిడిపి మండల కన్వీనర నరహరి, మాజీ జెడ్పిటిసి నరసింహులు, చిన్నప్పయ్య, రామకృష్ణప్ప, మాజీ ఎంపిపి సుబ్బమ్మ, లీలావతి, మురళీ టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మీసేవలో కాక సచివాలయంలో దరఖాస్తు చేసుకోండి

అగళి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు, ఇతర సర్టిఫికెట్ల కోసం మీసేవలో దరఖాస్తు చేసుకుంటే అవి సచివాలయం వారు అంగీకరించడం లేదని అందుకు కారణం సిజిసి నెంబర్ సచివాలయంలో దరఖాస్తు చేస్తే వస్తుంది. ఆ సిజిసి నెంబర్‌లో ఆ దరఖాస్తు దారునికి సంబంధించి మొత్తం బయోడేటా అందుతుంది కావున సచివాలయంలో దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఆదాయ, కుల దృశీకరణ పత్రాలు అందుతున్నాయి. మీసేవలో వందలు ఖర్చు పెట్టి దరఖాస్తు చేసుకున్నా ప్రయోజనంపొందడం లేదు, ఏ సేవకైనా సచివాలయంలో 50 రూపాయలు ధర నిర్ణయించారు. మీ సేవలో అయితే వందలాది రూపాయలు ఖర్చు అవడంతోపాటు పని జరగదు కావు, వీటన్నింటినీ పరిశీలించి దరఖాస్తు దారులు దరఖాస్తు చేసుకోవాలని సచివాలయ ఉద్యోగులు కార్తిక్, చంద్ర, వీరేష్ అన్నారు. ప్రజలకు ఎక్కడైతే సులువుగా పనులు అవుతాయో, ఫీజు తకు ్కవ ఉంటుందో అక్కడే పనులు చేసుకోవాలని వారు సూచించారు.

# మిషన్ వాత్సల్యకు దరఖాస్తు చేసుకోండి

అగళి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : 0-18 సంవత్సరాలు బయస్సు ఉండి చదువుతున్న అనాధ విద్యార్థులకు తండ్రికానీ, తల్లికానీ లేని పిల్లలకు మిషన్ వాత్సల్య వర్తిస్తుందని డిజిటల్ అసిస్టెంట్ వీరేష్, సచివాలయ ఉద్యోగులు చంద్ర, కార్తిక్‌లు తెలిపారు. ఈ పథకం కింద లబ్ది పొందడానికి అంగన్‌వాడీల వద్దకానీ, మహిళా పోలీసుల వద్దకానీ దరఖాస్తు చేసుకోవాలి. అనాధ పిల్లలకు కేంద్ర ప్రభుత్వం నెలనెలా 4వేల రూపాయలను అందజేస్తుంది. ఇందుకు కావాల్సిన క్యాస్ట్, ఇన్‌కం సర్టిఫికెట్లను దరఖాస్తులతోపాటు పొందు పరచాలి. విద్యార్థులుచదువుతున్న స్టడీ సర్టిఫికెట్ మేరకు క్యాస్టు, ఇన్‌కం సర్టిఫికెట్లను అందజేస్తే విద్యార్థులకు అనుకూలంగా ఉంటుందని ఉన్నతాధికారులు చొరవ తీసుకుని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా శంకరేశ్వరస్వామి.. ఆంజినేయస్వామి ఉత్సవం

అగళి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : మండల కేంద్రమైన అగళిలో ఉన్న శంకరేశ్వరస్వామి, ఆంజినేయస్వామి, ఉత్సవాన్ని భక్తులు సోమవారం రోజు ఘనంగా జరుపుకున్నారు. స్వామివారి మూల విరాట్‌ను వివిధ రకాల పూలతో అలంకరించారు. దేవాలయాన్ని అరటి, మామిడి తోరణాలతో అలంకరించి పంచామృతాభిషేకం చేయించారు. పెద్ద ఎత్తున పానకం, గుగ్గిళ్లను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించాలి కానీ, ఆనవాయితీగా శ్రీరామనవమి అనంతరం ఇక్కడ ఈ కార్యక్రమాన్ని భక్తులు నిర్వహిస్తున్నారు.

# చిల్లర అంగళ్లు తొలగిస్తే.. ఆత్మహత్యలే శరణ్యం

- సబ్ కలెక్టర్‌కు వేడుకోలు



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు


పెనుకొండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : చిల్లర అంగళ్ల ద్వారా కుటుంబాన్ని పోషిస్తున్న తమకు అంగళ్లను తొలగిస్తే ఆత్మహత్యలే శరణ్యం అంటూ పెనుకొండ సబ్ కలెక్టర్‌కార్తిక్‌కు సోమందేపల్లికి చెందిన బాధజతులు ఆవేదన వ్యక్తం చేసిన ఘటన సోమవారం పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయంలో చోటు చేసుకుంది. సోమందేపల్లికి చెందిన ఆంజినేయులు కుళ్లాయప్ప కళావతి విష్ణు, గోపాల్ చంద్రప్పలు మాట్లాడుతూ.. సోమందేపల్లి, కొత్తపల్లి క్రాస్ సమీపంలో ఆర్‌అండ్‌బి రోడ్డు పక్కన కొన్నేళ్లుగా చిల్లలర అంగళ్లు పెట్టుకుని జీవనం సాగిస్తున్నామన్నారు. కొందరు రాజకీయబలంతో వేమన విగ్రహం ఏర్పాటు చేసేందుకు అంగళ్లను తొలగించేందుకు కుట్రలు పన్నుతున్నారని అన్నారు. రోడ్డు విస్తరణ చేసిన రోడ్డుకు దూరంగానే అంగళ్లు ఉన్నాయని కేవలం రాజకీయ దురుద్దేశ్యంతోనే మా దుకాణాలను తొలగించాలని రెవెన్యూ అధికారులపై ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. స్పందించిన సబ్ కలెక్టర్ మీ దుకాణాలను తొలగించమని, విగ్రహాలు పెట్టేందుకు అనుమతులు ఇవ్వమని హామీ ఇచ్చారు.

# లోక కల్యాణార్థం ఆర్యవైశ్య మహిళలచే గజగౌరి రథం



ప్రత్యేక అలంకరణలో ఉన్న గజగౌరి

అమరాపురం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : మండల పరిధిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ దేవాలయం నందు సోమవారం 60 మంది ఆర్య వైశ్య మహిళలచే హేమావతి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం అంగరంగ వైభవంగా గజగౌరి వ్రత పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహంచారు. ఈ కార్యక్రమం నందు పురోహితులు శ్రీ కట్టి స్వామి ఆధ్వర్యంలో ఉదయం 7 గంటలకు గజగౌరి పూజా కార్యక్రమం నిర్వహించి అదే విధంగా గోపూజా కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు గోవుకు వడి బియ్యం వేయడంతోపాటు హోమాది పూజా కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో నిర్వహించారు. గౌరిలను జలంలో నిమజ్జనం చేశారు. హేమావతి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రవిలతో పాటు అమరాపురం ఆర్యవైశ్య సంఘం వుమెన్స్ దొడ్డబానేగేర లక్కనహళ్లి, నిద్రగట్ట తదితర గ్రామాల నుంచి కూడా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రవి మాట్లాడుతూ సమృద్ధిగా వర్షాలు కురువాలన్న ఉద్దేశ్యంతో ప్రజలు సుఖ సంతోషాలు, ఆయూష్య ఆరోగ్యంగా ఉండాలని. గ్రామాలు అభివృద్ధి చెందాలన్న గజగౌరి మాతకు పూజలు చేసారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎల్లవేళల భక్తి శ్రద్ధలతో నిర్వహించడం ద్వారా మానసికంగా శారీరకంగా అన్ని విధాలా ప్రశాంతత లభిస్తుందని ఆయన తెలిపారు.



పూజలు నిర్వహిస్తున్న ఆర్యవైశ్య మహిళలు

# అనాధాశ్రమానికి బీరువా వితరణ



బీరువాను అందచేస్తున్న దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : గుత్తి పట్టణంలోని కోట ప్రాంతంలో వున్న స్వీట్ సేవియర్ చారిటబుల్ ట్రస్ట్ ఆనాధాశ్రమానికి సోమవారం శ్రీషిరిడిసాయి దేవస్థానం మాజీ చైర్మన్ బిఆర్ రాజేంద్ర 15 వేల రూపాయల విలువ చేసే బీరువాను వితరణగా అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధలకు భవిష్యత్తులో తనవంత సహాయ సహకారాలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తికోట సంరక్షణ సమితిచైర్మన్ విజయభాస్కరచౌదరి, ట్రస్ట్ సభ్యులు జగన్నాథ్, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ టిడిపి అనుబంధ పార్టీలా తయారైంది

-సిపిఐ నుండి రామకృష్ణ, జగదీష్‌లను తొలగించాలి

-వైసిపి నాయకులు డిమాండ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

గుంతకల్లు టౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : సిపిఐ పార్టీ టిడిపి అనుబంధ పార్టీలా తయారైందని మాజీ మున్సిపల్‌చైర్మన్లు, వైసిపి నాయకులు రామలింగప్ప, జింకల రామాంజినేయులు అన్నారు. ప్రజా సమస్యలు మాని టిడిపికి వత్తాసు పలుకుతూ సిపిఐ పార్టీ గౌరవాన్ని తగ్గిస్తున్నారన్నారు. అధినాయకత్వం స్పందించి రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, నాయకులు జగదీష్‌ను పార్టీ నుండి తొలంగించాలని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వైసిపి ఎమ్మెల్యేలు ఇసుక, మద్యం, భూ మాఫీయాలకు పాల్పడుతున్నారని మాట్లాడడం సరికాదన్నారు. వైకాపా పాలనలో అన్ని పారదర్శకంగా జరుగుతున్నాయని గత టిడిపి హయాంలోనే బెల్ట్‌షాపులు విచ్చలవిడిగా నడిపారని గుర్తు చేశారు. అమరావతి రాజధానికే రామకృష్ణ మద్దతు తెలుపుతున్నారన్నారు. ఆయన కర్నూల్ జిల్లా వాసి కాదా అని ప్రశ్నించారు. జిల్లాపై ఆయనకు ప్రేమ వుంటే మూడు రాజధాను లకు మద్దతు పలకాలన్నారు. రాష్ట్రంలో రామకృష్ణ, జిల్లాలో జగదీష్‌లు టిడిపికి వత్తాసు పలుకుతుండడంతో ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళుతున్నాయన్నారు. లోకేష్ పాదయాత్ర వైసిపి ఎమ్మెల్యేల అవినీతి బయటపడుతుందని సిపిఐ నాయకులు మాట్లాడడం విడ్డూరంగా వుందన్నారు. లోకేష్ ఒక రాజకీయ అజ్ఞాని అని ఎవరో వ్రాసి ఇచ్చిన చీటీలను నిజాలు తెలుసుకోకుండా చదువుతూ అబాసుపాలవుతున్నారన్నారు. అధికారంలోకి వస్తే ఏమి చేస్తామో చెప్పకుండా ప్రశాంతంగా వున్న అనంతపురం జిల్లాలో కక్షలకు ప్రేరేపిస్తున్నారన్నారు. పాదయాత్రకు జనాలు లేకపోవడంతో పక్క జిల్లాల నుండి ప్రజలను డబ్బులు ఇచ్చి తెచ్చుకోవడం ప్రజలు గమనిస్తున్నారన్నారు. వార్డు మెంబర్‌గా గెలవలేని లోకేష్ గురించి సిపిఐ నాయకులు వెనుకేసుకరావడం హాస్యాస్పందగా వుందన్నారు. ఇప్పటికైనా వారు గమనించి పార్టీ గౌరవాన్ని కాపాడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో మార్కెట్‌యార్డు మాజీచైర్మన్ భీమలింగప్ప, మైనార్టీ నాయకులు నూర్‌నిజామీ, మార్కెట్ వెంకటేష్, ప్రతాప్, వాల్మీకి మోహన్, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ తోఫాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వైవిఆర్



రంజాన్‌తోఫాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వైవిఆర్

గుత్తి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : పట్టణంలో సోమవారం రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ రుకియాబేగం, కొత్తపేట రియాజ్ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి ముస్లింలకు రంజాన్‌తోఫాను పంపిణీ చేశారు. స్థానిక ఆమె కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాదాపు 800 కుటుంబాలకు 3 లక్షల రూపాయల విలువైన నిత్యావసర వస్తువులతో కూడిన కిట్లను ఎమ్మెల్యే అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజికస్పృహ, సేవాదృక్పతంతో రుకియాబేగం చేపట్టిన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అభినందించారు. మహమ్మదీయులు ఉపవాసాలు వుంటూ భక్తిశ్రద్ధలతో రంజాన్ మాసాన్ని నిర్వహించుకుంటారన్నారు. పేద ముస్లింలు ఈ పండుగను నిర్వహించుకునేందుకు అనువుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా, గుత్తికోట సంరక్షణ సమతి చైర్మన్ విజయభాస్కర్‌చౌదరి, నేషనల్ హ్యూమన్ రైడ్స్ కోరం జాతీయ ఉపాధ్యక్షులు గుణశేఖర్‌రెడ్డి, మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైస్‌చైర్‌పర్సన్ వరలక్ష్మియాదవ్, మాజీ ఎంపిపి కోన మురళీధర్‌రెడ్డి, తహశీల్దార్ మహబూబ్‌బాష, సిఐ వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్లు నజీర్, వరదరాజులు, రమణ, మర్తాడ్ హసీనా, దండియా షఫి, వైకాపా జిల్లా నాయకులు రాజ్‌కుమార్‌రెడ్డి, రంగస్వామి, నిర్మలారెడ్డి, బేడల వెంకటరాముడు, మైనార్టీ నాయకులు షఫి, ఆబ్‌కారి రఫి, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీల పెంపుకు నిరసన కార్యక్రమం



నిరసన వ్యక్తం చేస్తున్న టీడీపీ నేతలు

రామగిరి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ చార్జీలు నిరసిస్తూ సోమవారం ఉదయం పేరూరు సబ్ స్టేషన్ వద్ద టీడీపీ నేతలు పరిటాల సునీత ఆదేశాల మేరకు పెద్దఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామగిరి మండల కన్వీనర్ సుధాకర్, సీనియర్ నాయకులు రామ్మూర్తినాయుడు, మండల టీడీపీయువఅధ్యక్షులు ఎల్.శ్రీధర్ నాయుడు, రాప్తాడు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శి డి.పోతన్న, మండలమైనార్టీ అధ్యక్షులు దాదా, నియోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి ముత్యాలు, బిసి సెల్ నియోజకవర్గం కార్యదర్శి చిత్తరంజన్, పేరూరు గ్రామ కమిటీ అధ్యక్షులు వడ్డే సుబ్బు, మంగాపురం ముత్యాలు, నాగరాజు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన కార్యక్రమం, తరువాత విద్యుత్తఉద్యోగులకు మెమోరాండం సమర్పించారు.

# ఏవీఆర్ పాఠశాల ఘనంగా కాన్వకేషన్ సెరిమని..!

-విశ్వ విద్యాలయాల తరహాలో కొనసాగిన కార్యక్రమం



కాన్వకేషన్ పట్టాలు అందుకున్న విద్యార్థులతో ప్రిన్సిపాల్ విక్రమ్ తదితరులు

ఉరవకొండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త : పట్టణంలోని ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం కిండర్‌గార్టెన్ అండ్ ప్రైమరీ కిడ్జ్ కాన్వకేషన్ సెరిమని కార్యక్రమం విశ్వ విద్యాలయాల తరహాలో అట్టహాసంగా జరిగింది. ప్రిన్సిపాల్ విక్రమ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ విద్యను విజయవంతంగా పూర్తీ చేసి ప్రాథమిక విద్యలోకి అడుగుపెడుతున్న విద్యార్థులు, ప్రాథమిక విద్యను పూర్తీ చేసిన ఉన్నత పాఠశాల విద్యలోకి అడుగుపెడుతున్న విద్యార్థులకు కాన్వకేషన్ పట్టాలు, మెడల్స్ అందజేశారు. విద్యార్థులు విశ్వ విద్యాలయాల తరహాలో ప్రత్యేక దుస్తుల్లో హాజరై అందరినీ ఆకట్టుకున్నారు. సర్వసాధారణంగా డిగ్రీ, పీజీలు పూర్తీ చేసిన విద్యార్థులకు విశ్వ విద్యాలయంలో కాన్వకేషన్ సెరిమని నిర్వహించి పట్టాలు ప్రధానం చేయడం ఆనవాయితీగా వస్తుండగా తమ చిన్నారులను యుకేజీలోనే కాన్వకేషన్ దుస్తుల్లో చూసి వారి తల్లిదండ్రులు మురిసిపోయారు. తమ పిల్లలతో ఎంతో ఉత్సాహంగా ఫోటోలు దిగడం కనిపించింది. ఈ సందర్భంగా విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

